ప్రభాత
కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 20 జనవరి 2026

## పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యం



చిన్నమండెం జనవరి 19 ప్రభాతవార్త:
సోమవారం మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికం లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని రాయచోటి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు అందజేసి పేదల సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. గతంలో ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోక ఎన్నో కష్టాలు, కన్నీళ్లతో కాలం వెలదీసిన బాధితులకు నేడు ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామన్నారు.. జిల్లా నలుమూలల నుంచి ప్రజా దర్బార్‌కు వందల సంఖ్యలో ప్రజలు వస్తున్నప్పటికీ మంత్రివర్యులు ఏమాత్రం విసిగించుకోకుండా వారిని చిరునవ్వుతో పలకరిస్తూ ముందుకు వెళుతున్నారు. దీంతో బాధితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను పరిష్కరించాలని మంత్రి అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

## నేడు జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత రాక

### దీని ఇస్తిమా ఏర్పాట్లపై మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తో కలిసి సమీక్ష



కడప, జనవరి 19 ప్రభాతవార్త:
జిల్లాలో ఈనెల 20 వ తేదీ ఒక రోజు (మంగళ వారం)పర్యటన నిమిత్తం జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత జిల్లా కు రానున్నారని దీని ఇస్తిమా ఏర్పాట్లపై మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తో కలిసి సమీక్ష చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు.. ఈ నెల 22, 23, 24వ తేదీల్లో కడపలో జరిగే దీని ఇస్తిమా నిర్వహణపై కలెక్టరేట్ లో రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తో కలిసి మంగళ వారం సమీక్ష నిర్వహించనున్నారు. దీని ఇస్తిమా సందర్భంగా ప్రార్థనల కోసం లక్షలాది మంది ముస్లిములు రానుండడంతో, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయల కల్పనపై తీసుకుంటున్న చర్యల గురించి అధికారులతో కలిసి ఈ సమీక్షలో చర్చించ నున్నారు. అనంతరం కొప్పర్తిలోని ఏపీఐఐసీ పారిశ్రామిక ప్రాంతంలో నిర్వహించే దీని ఇస్తిమా నిర్వణ ఏర్పాట్లను ఇన్చార్జి మంత్రి సవిత పరిశీలించనున్నారు. అనంతరం సాయంత్రం కడప నుంచి పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనడానికి మంత్రి సవిత రోడ్డు మార్గంలో బయలుదేరనున్నారని ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడలకు మూడు శాతం రిజర్వేషన్

- ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలలో రాణించాలి
- అరవీడులో క్రికెట్ పోటీల విజేతల బహుమతి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి



గాలివీడు, జనవరి 19(ప్రభాతవార్త):
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడలకు అత్యంత ప్రాముఖ్యతను ఇవ్వడం జరుగుతున్నది అందులో భాగంగా ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడలకు 3 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన సోమవారం మండలంలోని అరవీడు పంచాయతీ ఎల్లంపల్లిలో నిర్వహించిన క్రికెట్ పోటీల విజేతల బహుమతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడలకు మరియు క్రీడాకారులకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ప్రస్తుతం క్రికెట్ అంటే ప్రజలలో ఎనలేని అభిమానం కలదని క్రికెట్‌ను చూడటానికి సుదూర ప్రాంతాలకు కూడా వెళ్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రీడలను అలవాటు చేసుకోవాలని, అలాగేప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడలలో రాణించాలని తెలిపారు. క్రీడల వల్ల వ్యక్తులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు మానసిక శారీరక దృఢత్వం ఏర్పడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో తన సొంత ఖర్చులకు క్రికెట్ పోటీలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం మండిపల్లి నాగిరెడ్డి ట్రస్టు తరపున విన్నర్‌గా నిలిచిన ఎల్లంపల్లి టీంకు రూ.22 వేలు, రన్నర్‌గా నిలిచిన అరవీడు టీంకు రూ.11 వేలు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పురం ఎం కుమార్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు మందపాటి రవీంద్రబాబు, రెడ్డప్ప, కె.శివారెడ్డి, భద్రప్పనాయుడు, మధుసూదన్‌రెడ్డి, నరసారెడ్డి, కదిరినాయుడు, శేషారెడ్డి పాల్గొన్నారు.

## అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలి..



కడప, జనవరి 19 ప్రభాతవార్త:
ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వారి తో పాటు జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా, డి ఆర్ ఓ విశ్వేశ్వర నాయుడువివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తోందన్నారు ఈవేదిక ద్వారా అంతే అర్జీల పరిష్కారంలో అధికారులు అలసత్వం వీడి ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని, అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీ ఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలనుపరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలని, జిల్లా అధికారులకు అందిన అర్జీలను పరిష్కరించేందుకు సమయం కేటాయించి సమీక్ష చేయాలన్నారు..అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండా చూడాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

### 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు

# పక్కా ఏర్పాట్లు చేయండి



కడప, జనవరి 19 ప్రభాతవార్త:
77వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించి ముందస్తు ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఏఎస్పీ ప్రకాష్ బాబు లతో కలసి అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 26న స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకల్లో.. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమర యోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సంబందిత అధికారులను ఆదేశించారు.కార్యక్రమానికి హాజరైన వారికి తాగునీటిని సరఫరా,మొబైల్ టాయిలెట్ల ను ఏర్పాటు చేయాలని కడప మునిసిపల్ కమీషనర్ ను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించి జిల్లాలో సాధించిన ప్రగతిని చాటిచెప్పేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాళ్ళను ఏర్పాటు చేయాలని డిఆర్డీఏ, డ్వామా, హార్టికల్చర్, ఏపీఎంఐపీ, జల వనరుల శాఖ, వ్యవసాయము, ఎస్సీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, డియంహెచ్ఓ తదితర శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉదయం పెరేడ్ మైదానంలో, సాంస్కృతిక కార్యాక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండువగా సాగేలా సంసిద్ధం చేయాలని డీఈవోను ఆదేశించారు. పెరేడ్ మైదానంలో రంగు కాగితాలు, పూల అలంకరణ తో శోభాయమానంగా తీర్చిదిద్దాలన్నారు. ముఖ్యంగా.. ఆయా శాఖల్లో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేయడానికి సంబంధిత ప్రతిపాదిత జాబితాను నిర్ణీత గడువు లోపు అందించాలని ఆదేశించారు. జాతీయ పతాక ఆవిష్కరణ, పోలీసుల మార్చి ఫాస్ట్ లో ఎన్ సిసి కేడెట్లను భాగస్వామ్యం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కె ఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, జడ్పి సీఈఓ ఓబులమ్మ,సిపిఓ హాజరతయ్య, డిఎంహెచ్ఓ డా. నాగరాజు,గృహనిర్మాణ శాఖ పీడి రాజరత్నం, డిఆర్డీఏ,మెప్మా పిడీలు రాజ్యలక్ష్మి,కిరణ్ కుమార్, డిపిఓ రాజ్యలక్ష్మి, ఆర్ బి, పంచాయతీ రాజ్, ఇంజినీరింగ్ అధికారులు, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అతికారి వెంకటయ్యకు ఘన నివాళి



సిద్దవటం జనవరి 19 ప్రభాతవార్త:
రాజంపేట నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త అతికారి వెంకటయ్య (63) ఆదివారం రాత్రి హఠాన్మరణం చెందడంతో సోమవారం పలువురు రాజకీయ ప్రముఖులు ఘనంగా నివాళులు అర్పించారు. రాజంపేట నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త అతికారి వెంకటయ్యకు (63) ఆదివారం రాత్రి అనంతపురం వైద్యశాలలో గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. 4వ పేజీలో

## ఇద్దరు దొంగలు అరెస్ట్



యర్రగుంట్ల జనవరి 19 ప్రభాతవార్త:
రైల్వే స్టేషన్‌లో మొబైల్ చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు దొంగలను అరెస్టు చేసినట్లు సోమవారం యర్రగుంట్ల జిఆర్పిఎఫ్ ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు ఆయన తెలిపిన వివరాల మేరకు యర్రగుంట్ల, గుంతకల్, గుత్తి తదితర రైల్వే స్టేషన్లలో నిద్రిస్తున్న ప్రయాణికుల వద్ద నుండి మొబైల్ ఫోన్లను చోరీలకు పాల్పడినట్లు విచారణలు వెల్లడైనట్లు ఎస్సై వివరించారు. నిందితులు గుంటూరు జిల్లా తెనాలికి చెందిన చుక్క నాగ గోపిచంద్ (35), నెల్లూరు జిల్లా మర్రిపాడు కు చెందిన ఎర్రం రెడ్డి వెంకటసుబ్బయ్య (33) మీ అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 11 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. ప్రయాణికులు తమ విలువైన వస్తువులను తీసుకెళ్లే క్రమంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా యోగి వేమన జయంతి వేడుకలు..



కడప, జనవరి 19 ప్రభాతవార్త:
వేమన శతకం తెలుగు సాహిత్యంలో ఓ కీర్తి కిరీటమని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా పేర్కొన్నారు. సోమవారం జిల్లా సచివాలయం లోని సభా భవన్ నందు యోగి వేమన జయంతి సందర్భంగా యోగి వేమన చిత్రపటానికి జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ యోగి వేమన పేరు తెలియని తెలుగువారుండరని ప్రాథమిక విద్య తెలుగు వాచకంలో వేమన పద్యం పాఠ్యాంశం తప్పనిసరిగా ఉంటుందని వేమన శతకం తెలుగు సాహిత్యంలో ఓ కీర్తి కిరీటమని పేర్కొన్నారు.17వ శతాబ్దంలో ఆనాటి సమాజంలోని అసమానతలను చూసి తనదైన శైలిలో పద్యాలతో అప్పటి సామాజిక పరిస్థితులపై ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చేందుకు ప్రయత్నం చేశారనీ తెలిపారు. అక్షరాయుధంతో సామాజిక విప్లవం తెచ్చిన సహజ కవి వేమన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు జెడ్పి సీఈఓ ఓబులమ్మ, డిఆర్డిఏ మెప్మా పీడీలు రాజ్యలక్ష్మి కిరణ్ కుమార్ జిల్లా ఉపాధి కల్పన అధికారి సురేష్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇద్దరు ముద్దాయిలకు జీవతఖైదు



ప్రొద్దుటూరు క్రైం, జనవరి 19, ప్రభాతవార్త:
మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో ఇద్దరు ముద్దాయిలకు సోమవారం పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి జడ్జీ ఎస్.ప్రవీణ్‌కుమార్ జీవిత ఖైదు విధిస్తూ తీర్పు ఇచ్చారు. శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.2వేలు జరిమానా విధించడం జరిగింది. 2022 మే 11న ముద్దాయిలు పఠాన్ సాదక్, చెన్నయ్యలు 16 సంవత్సరాల మైనర్ బాలికను మభ్యపెట్టి అత్యాచారం చేసి గర్భవతిని చేయడం జరిగింది. ఈ మేరకు సీఐ నాగరాజు కేసు నమోదు చేయడం జరిగింది. ఈ మేరకు స్పెషల్ అడిషనల్ పీపీ కె.వేణుగోపాల్ ఆధ్వర్యంలో సకాలంలో సాక్షులను కోర్టులో హాజరుపరిచి ముద్దాయిలకు శిక్ష పడేలా చేయడంతో జిల్లా ఎస్పీ సిబ్బందిని అభినందించారు.

# మదనపల్లి డీఈఓ కార్యాలయంపై ఏసీబీ దాడులు

### లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఏడీ, సీనియర్ అసిస్టెంట్





మదనపల్లె క్రైమ్, జనవరి 19 ప్రభాతవార్త.
విద్యాశాఖలో అవినీతి తిమింగలాలపై ఏసీబీ అధికారులు సోమవారం దాడులు నిర్వహించారు. స్కూల్ అనుమతి కోసం ఓ వ్యక్తి నుంచి భారీగా లంచం డిమాండ్ చేసిన అధికారులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. అన్నమయ్య జిల్లా గుర్రంకొండలోని ఏబీసీ స్కూల్ కరస్పాండెంట్ శేషాద్రినాయుడు, తన పాఠశాలలో 8,9,10 వ తరగతుల అప్ గ్రేడేషన్ కోసం అనుమతి కోరుతూ గత ఏడాది అక్టోబర్ నెలలో మదనపల్లి డీవైఈఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. నెలరోజుల అనంతరం ఆ ఫైల్ డీఈవో కార్యాలయంలోని ఎడి బెంచ్‌కు చేరింది. అయితే, ఈ ఫైల్‌ను ముందుకు కదిలించి అనుమతి మంజూరు చేయడానికి అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ బాష అలియాస్ మున్నా రూ. 70000 డిమాండ్ చేశారు. అంత డబ్బు ఇవ్వలేని కరస్పాండెంట్ శేషాద్రి నాయుడు తెలపటంతో కనీసం రు. 45,000 ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. వారి కోరిన నగదు ఇవ్వకపోవడంతో అనుమతి కోసం దరఖాస్తు చేసిన ఫైల్లో లోపాలు ఉన్నాయంటూ డివైఇఓ కార్యాలయానికి పంపేశారు. అధికారులు కోరిన సొమ్ము ఇచ్చుకోలేక బాధితుడు కడప ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగిన ఏసీబీ డీఎస్పీ సీతారామారావు, సీఐ నాగరాజు నేతృత్వంలోని బృందం సోమవారం మధ్యాహ్నం నిఘా పెట్టింది. మదనపల్లిలోని డీఈఓ కార్యాలయంలో శేషాద్రినాయుడు నుంచి రూ. 45,000 లంచం తీసుకుంటుండగా రాజశేఖర్, మున్నాలను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డిఎస్పి సీతారామారావు స్కూల్ పర్మిషన్ కోసం బాధితుడిని వేధించి లంచం డిమాండ్ చేసిన ఇద్దరు అధికారులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసామన్నారు. విచారణ జరుపుతున్నామన్నారు. విచారణ అనంతరం నెల్లూరు ఏసిబి కోర్టులో హాజరు పరచటం జరుగుతుందన్నారు. ఏసీబీ దాడుల వార్త తెలియడంతో విద్యాశాఖ కార్యాలయంలోని సిబ్బంది ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అధికారులు కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేస్తున్నారు. ఈ దాడితో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

## గుడ్ సమరిటన్ చట్టాలపై విస్తృత అవగాహన



పులివెందుల జనవరి19, ప్రభాత వార్త :
రోడ్డు భద్రతా మాసం-2026 ఆచరణలో భాగంగా గుడ్ సమరిటన్ చట్టాలపై ప్రజల్లో అవగాహన పెంపొందిం చేందుకు పులివెందుల పట్టణంలో మోటార్ వెహికిల్స్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమాలు నిర్వహించారు.సోమవారం పులివెందుల పట్టణంలోని పోలీస్ స్టేషన్లు, ఆర్‌టిసి బస్ స్టాండ్లు, ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద గుడ్ సమరిటన్ చట్టాలపై వివరించే పోస్టర్లను సంబంధిత విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మోటార్ వెహికిల్స్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ పులివెందుల ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హాజీవల్లి ప్రభుత్వ వైద్యులు, ఆర్‌టిసి డిపో మేనేజర్ ప్రేమ్ కుమార్ స్పష్టం తో పాటు వారి అధీన సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి వెంటనే సహాయం చేసిన గుడ్ సమరిటన్‌లకు చట్టపరమైన రక్షణ కల్పించబడుతుందని, ఎలాంటి వేధింపులు ఉండవని స్పష్టం చేశారు. అలాగే ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారికి ప్రభుత్వం నుంచి 5 వేల రూపాయలు వరకు రివార్డు కూడా అందజేస్తున్నట్లు వివరించారు. ప్రజలు భయప దకుండా మానవత్వంతో ముందుకు వచ్చి ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించాలన్నారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిం చాలని, గుడ్ సమరిటన్ చట్టాలను విస్తృతంగా ఉపయోగించుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

## పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

### జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు



అర్జీలు స్వీకరిస్తున్న డిఆర్ఓ, సబ్‌కలెక్టర్

మదనపల్లె, జనవరి 19 ప్రభాతవార్త :
ప్రజాసమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)లో వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు తెలిపారు. సోమవారం అన్నమయ్య జిల్లా మదనపల్లె కేంద్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో జిల్లాలోని వివిధ మండలాల నుండి ప్రజలు వివిధ సమస్యలపై వచ్చిన అర్జీలను జిల్లా రెవెన్యూ అధికారి స్వీకరించారు. జిల్లా అధికారితో పాటు సబ్‌కల్టెర్ చల్లా కళ్యాణి, సర్వేఏడి భరత్‌కుమార్, జిఎస్‌డబ్ల్యుఎస్ లక్ష్మీపతిలు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్జీలను త్వరగా పరిష్కరించేలా అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలకు ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడి పెండింగ్ పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. డివిజన్, నియోజకవర్గ, మండలస్థాయి ప్రత్యేక అధికారులకు కేటాయించేలా మండలాలు, గ్రామాల్లో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. సుమారు 230 అర్జీలను మధుసూదన్‌రావు స్వీకరించారు. భూసమస్యలు, సంక్షేమ పథకాల, నీటిసమస్య, పెన్షన్లు, భూరీసర్వేలకు జిల్లాలోని 25మండలాల నుంచి వచ్చిన అర్జీదారులకు తాగునీరు, నీడ సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్వేఏడి భరత్‌కుమార్, ఆయాశాఖల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## దొంగ నోట్లు బాబోయ్...బ్యాంకర్ల బెంబేలు...!

### -రూ. 500ల దొంగనోట్ల చలామణి

చౌడేపల్లి, జనవరి 19 ప్రభాతవార్త
మండలంలో పెద్ద దొంగనోట్ల చలామణి జోరుగా సాగుతోంది. ఇటీవల కాలంలో రూ. 500ల నోట్లను బ్యాంకర్లు గుర్తించడంతో ఇటు బ్యాంకు, అటు సామాన్యులు బెంబేలెత్తుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి స్వయం సహాయక సంఘాల మహిళలు బ్యాంకుల్లో రుణాలు చెల్లించేందుకు బ్యాంకులకు వస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల పట్టణంలోని రెండు బ్యాంకుల్లో రూ. 500ల దొంగ నోట్లను దాదాపు 10వరకు గుర్తించారు. దీంతో మహిళలు ఎక్కడి నుంచి వచ్చాయో తెలియక అయోమయంలో పడుతున్నారు. బ్యాంకుల్లో దొంగనోట్లను గుర్తించే యంత్రాలుంటాయనీ, ఇక బయట ఎంతవరకు చలామణీ అవుతున్నాయో అని భయాందోళనలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి దొంగనోట్ల చలామణీ దారుల భరతం పట్టాలని ప్రజలు కోరుతున్నారు.



బ్యాంకర్లు సీజ్ చేసిన రూ. 500ల దొంగనోట్లు

## కాగతి పాఠశాలలో క్షుద్రపూజల కలకలం

చౌడేపల్లి, జనవరి 19 ప్రభాతవార్త
పంచాయతీ కేంద్రం కాగతి ప్రాథమిక పాఠశాల వద్ద క్షుద్ర పూజలు గ్రామంలో కలకలం రేపాయి. గ్రామం నడిబొడ్డున ప్రాథమిక పాఠశాల వుంది. ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పాఠశాల గది ముందు ముగ్గులు వేసి, కోడివ్యర్థాలు, నిమ్మకాయ, పూలతో పూజలు చేసారు. దీంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేసారు. గతంలోనూ పాఠశాల చుట్టుపక్కల పలు అసాంఘీక కార్యక్రమాలు చేశారని గ్రామస్తులు తెలిపారు. వంటగది పక్కనే క్షుద్ర పూజలు చేయడం పట్ల సర్వత్రా భయాందోళన వ్యక్తం అవుతోంది. ఈమేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.



పాఠశాల వద్ద క్షుద్ర పూజలు చేసిన దృశ్యం

## నేడు ఆత్మార్పణ దినోత్సవం..

బ్రహ్మంగారిమఠం జనవరి 19 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం నందు మాఘ శుద్ధ విదియనాడు రాష్ట్ర పండుగగా నిర్వహించే వాసవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవంను నిర్వహిస్తున్నామని ఆర్యవైశ్య సభ అధ్యక్షులు అయ్యపు వెంకటసురేష్ బాబు పేర్కొన్నారు. తీర్థ ప్రసాద అన్న ప్రసాద వినియోగం మరియు సాయంత్రం నాలుగు గంటలకు అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమం కలదు.



ధ్వజారోహణంతో వైభవంగా దేవుని కడపశ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



చంద్రప్రభ వాహనంపై దేవదేవుడు

# ఒక నిందితుడు ఇచ్చిన వాంగ్మూలం నిందితులందరికీ వర్తించదు

(ఎవిడెన్స్ ఆక్టుపై కేరళ హైకోర్టు (అట్ ఎర్నాకులం) తీర్పు)

**బద్వేలు లీగల్, జనవరి 19 ప్రభాతవార్త:**

ఒకరి కంటే ఎక్కువ మంది నిందితులు ఉన్నపుడు ధర్యాప్తు అధికారి ఒక్కో నిందితుడి వాంగ్మూలాన్ని సేకరించే బాధ్యత కలిగి ఉంటాడని కేరళ హైకోర్టు న్యాయమూర్తి స్పష్టం చేశారు. తద్వారా ఒక వ్యక్తి ఇచ్చిన సమాచారం ఆ వ్యక్తి కి మాత్రమే అనుసంధానించబడి ఉంటుందని, అందరు నిందితులకూ కాదని సుస్పష్టం చేశారు. ఒక నిందితుడి నుండి సేకరించిన సమాచారాన్ని అందరు నిందితులపై నేరారోపణలను అనుసంధానించడానికి ఉపయోగించలేమని, ప్రస్తుత కేసులో ప్రాసిక్యూషన్ ఎగ్జిబిట్ పి-7(ఎ) ఒప్పుకోలుపై ఆధారపడి ఉందని, కానీ ప్రతి నిందితుడు ఇచ్చిన ఖచ్చితమైన సమాచారం విడిగా నమోదు చేయలేదు లేదా నిరూపించలేదు కాబట్టి దానిపైనే ఆధారపడడం కుదరదని కోర్టు తేల్చి చెప్పింది. ఇలాంటి కేసుల్లో అందరు నిందితులు ఒకేమారు ఒకే రీతిగా మాట్లాడారని నమ్మడం అసాధ్యం అని జస్టిస్ పి.వి.బాలక్రిష్ణన్ వాఖ్యానించారు. వివరాలలోకి వెళితే... కేరళ రాష్ట్రంలో జరిగిన ఓ వ్యాజ్యములో పిటీషనర్ ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్-457, 380 లతో కలిపి 34 క్రింద దాఖలు చేసిన కేసులో రెండవ నిందితుడిగా ఉన్నాడు. ముగ్గురు నిందితులు బేవరేజస్ కార్పోరేషన్ లోనికి చొరబడి దాదాపు 50 లీటర్ల భారతీయ తయారీ విదేశీ మద్యాన్ని (ఐఎంఎఫ్ఎల్) దొంగలించారని ప్రాసిక్యూషన్ ఆరోపించింది. ట్రయల్ కోర్టు పిటీషనరును మరియు మూడవ నిందితుడిని దోషులుగా తేల్చి చెప్పింది. పిటీషనర్ ఆ తీర్పుపై అప్పీలు చేయగా దానిని కొట్టివేశారు. ఆ తరువాత అతడు హైకోర్టులో రివిజన్ పిటీషన్ దాఖలు చేయగా ధర్యాప్తు అధికారి ప్రస్తుత కేసులో ముగ్గురు నిందితులను ప్రశ్నించారని ఎగ్జిబిట్ పి-7(ఎ) లో ఒకే సమాచారాన్ని చేర్చారని, ప్రతి నిందితుడి నుండి ఖచ్చితమైన సమాచారం సేకరించి నమోదు చేయలేదనే వాస్తవాన్ని కోర్టు వేలెత్తి చూపుతూ మొహమ్మద్ అబ్దుల్ హాఫీజ్ ఎదిరి స్టేట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (1983 కెహెచ్‌సి-413) కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఉటంకిస్తూ కేరళ హైకోర్టు ఇలా వ్యాఖ్యానించింది. "భారతీయ సాక్ష్య చట్టం అనగా ఎవిడెన్స్ ఆక్టులోని సెక్షన్-27 ప్రకారం ఒప్పుకోలు సాక్ష్యం ఆమోదయోగ్యమైతే ఆ సమాచారాన్ని ఎవరు ఇచ్చారో పేర్కొని నమోదు చేయడం ధర్యాప్తు అధికారి యొక్క బాధ్యత, అతడు ఒకరి కంటే ఎక్కువ మంది నిందితులతో వ్యవహరిస్తున్నపుడు ఒక్కొక్కరి నుండి విడివిడిగా సేకరించిన సమాచారాన్ని వారిపై నేరారోపణలకు అనుసంధానం చేయవచ్చు. ఎవిడెన్స్ ఆక్టు సెక్షన్-27 ప్రకారం నేరారోపణ కేవలం రికవరీపైనే ఆధారపడి ఉండదని, దానిని దేనికదే ధృవీకరించాలని స్పష్టంగా చెప్పబడిన అనేక ఇతర తీర్పులను, నిర్ణయాలను కూడా కోర్టు ప్రస్తావించడమేగాక ప్రస్తుత కేసులో నేరారోపణను నిర్ధారించడం ఒకే ఆవిష్కరణ ఆధారంగా జరిగిందని, నేరం జరిగినట్లు చూసిన సాక్షులు ఎవరూ లేరు కాబట్టి దోషిగా నిర్ధారించలేము." అని కోర్టు అభిప్రాయపడుతూ పిటీషనర్ నేర ధృవీకరణ తీర్పును ప్రక్కన పెట్టి అతడిని విడుదల చేస్తూ ఒక నిందితుడు ఇచ్చిన సమాచారాన్ని అందరు నిందితులపై ఉపయోగించలేమని కేరళ ఉన్నత న్యాయస్థానం (అట్ ఎర్నాకులం) తే.08.10.2025 దీన ఈ తీర్పును వెలువరించింది. (సెల్వన్ ఎదిరి కేరళ స్టేట్, క్రిమినల్ రివ్యూ పిటీషన్ నెం.1438 /2017)

## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



**కడప, జనవరి 19: ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా జిల్లాకు కేటాయించిన ఎనిమిది చెత్త సేకరణ ట్రక్ ఈఆటోలను కలెక్టరేట్ ప్రాంగణంలో జెండా ఊపి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య వ్యర్థాల సేకరణకు గ్రామ పంచాయతీలకు పర్యావరణానికి తోడ్పడే విధంగా ఈఆటోలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఒక్కొక్క ఆటోను జిల్లాలోని ఎనిమిది మండలాల లోని అట్లూరు, తువ్వ పల్లి, ఉప్పలూరు, కల్లూరు, తొండూరు, పెద్దచెప్పలి, కనుమోలుపల్లి, రేకలకుంట పంచాయతీలకు అందివ్వనున్నట్లు తెలిపారు. ఈ ఆటోలు తడి పొడి చెత్తలను వేరువేరుగా గృహాల నుండి సేకరించి చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి తరలించడానికి వినియోగిస్తున్నట్లు తెలిపారు తడి చెత్త నుండి వర్మీ కంపోస్టు పొడి చెత్త నుండి రీసైక్లింగ్ చేయుట ద్వారా సంపద సృష్టించడం, సర్కులర్ ఎకానమీకి తోడ్పాటును అందించాలనే ప్రధాన ఉద్దేశంతో ప్రభుత్వం లక్ష్యంతో ముందుకెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ రాజ్యలక్ష్మి, కార్పొరేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

**చిన్నమండెం జనవరి 19 ప్రభాతవార్త:**



మండలంలోని కలిబండ గ్రామం, మురుగువాండ్లపల్లెకు చెందిన కనకంటి శివారెడ్డి కుమారుడు కనకంటి చిన్నపరెడ్డి అకాల మరణం చెందడంతో సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చిన్నపరెడ్డి స్వగృహానికి వెళ్లి చిన్నపరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న మృతుని తండ్రి శివారెడ్డిని మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. యువకుడైన చిన్నపరెడ్డి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని ఆయన మృతి చెందడం చాలా బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నమండెం మండల టిడిపి నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యర్రగుంట్ల ఎస్సై 2 గా హనుమంతు

**యర్రగుంట్ల జనవరి 19 ప్రభాతవార్త:**

స్థానిక పోలీసుస్టేషన్ లో ఎస్సై 2 గా హనుమంతు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన ప్రొద్దుటూరు 3 టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఎస్సైగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.

## నూతన పంచాంగ క్యాలెండర్ ఆవిష్కరణ

**బద్వేలు ,జనవరి 19, ప్రభాతవార్త**



నియోజకవర్గంలోని వల్లెల వారిపల్లె గ్రామంలో వెలసిన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నిర్వాహకుల ఆధ్వర్యంలో నూతన పంచాంగ క్యాలెండర్‌ను సోమవారం ఆలయ నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని వారిపల్లెలోని శ్రీ పద్మావతి వైద్య మందుల దుకాణంలో నిర్వహించగా, ప్రముఖ చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ ఎన్. రమేష్ , శ్రీరామ పుస్తకాలు మరియు శానిటరీ వ్యాపార సంస్థ అధినేత రామ్ లక్ష్మణ్ రాజు, కార్తికేయ మార్ట్ అధినేత సురేష్ రాజు, దర్శి సుబ్బరాజ చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డి. సత్యనారాయణ, భార్గవ్ , పలువురు ప్రముఖులు, ఆలయ నిర్వాహకులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## హంద్రీ నీవా కాలువలో పడి మహిళ దుర్మరణం

**కురబలకోట జనవరి 19 ప్రభాతవార్త.**



మండలంలోని నార్లపల్లి సమీపంలో హంద్రీనీవా కాలువలో పడి ఓ మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం ఉదయం వెలుగు చూసింది. గ్రామస్తులు, పోలీసులు కథనం మేరకు తెట్టు గ్రామం మూర్తి నాయనపల్లికి చెందిన వెంకట్రామప్ప భార్య లక్ష్మీ దేవమ్మ (67) గా గుర్తించారు. మృతురాలు సోమవారం ఉదయం ఇంటి నుంచి మదనపల్లి అని చెప్పి బయలుదేరి వచ్చిందని పుల్లగూర వాండ్లపల్లి వద్ద ప్రమాదవశాత్తు కాలువలో పడి మృతి చెంది ఉండవచ్చునని భావిస్తున్నారు. శవమై తేలియాడుతుండగా గ్రామస్తులు కనుగొన్నారు. ముదివేడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని కాలువలో నుంచి పోలీసులు బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు ముదివేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కొటాల ఇంచార్జ్ కార్యదర్శిగా జితేంద్ర నాయక్.

**తంబళ్లపల్లె జనవరి 19 ప్రభాతవార్త :**

కొటాల పంచాయతీ అభివృద్ధికి ఇన్చార్జి కార్యదర్శి సహకరించలేదని పదవి నాకొద్దని సర్పంచ్ గతవారం రాజీనామా చేయడానికి సిద్ధపడ్డాడు. దీనిపై స్పందించిన మండల అధికారులు పంచాయతీలో ప్రాథమిక ప్రజా సర్వే నిర్వహించి కొటాల ఇన్చార్జి కార్యదర్శిగా జితేంద్ర నాయక్‌ను నియమిస్తున్నట్లు ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, ఏవో థామస్ రాజాలు విలేకరులకు తెలిపారు. కార్యదర్శి నియామకంతో సర్పంచ్ సహదేవరెడ్డి తోపాటు గ్రామంలోని ప్రజలు ఎంపీడీవో, ఏవో, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## గుంతలపేటలో పశువైద్య శిబిరం

**రామసముద్రం జనవరి 19 ప్రభాతవార్త**



మండలకేంద్రంలోని గుంతలపేట గ్రామంలో పశువైద్యాధికారి పావని ఆధ్వర్యంలో సోమవారం పశువైద్య శిబిరం నిర్వహించారు, ఈ సందర్భంగా పశువులకు గాలి కుంటి వ్యాధి, గర్భకోశ సంబందించిన వ్యాధులకు చికిత్సలు అందించి వాటి నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ ఈ నెల 19 వ తేది నుంచి 31వ తేది వరకు మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ లలో పశువైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు.

## పశు వైద్య శిబిరం ఏర్పాటు

**నందలూరు, జనవరి 19 ప్రభాతవార్త :**



మండలంలోని పొత్తపి, ఎర్రచెరువుపల్లె గ్రామాల్లో సోమవారం పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పశువులు, గొర్రెలు, మేకలకు వైద్య చికిత్సలు అందించినట్లు నందలూరు, పాటూరు పశువైద్యాధికారులు డా. మాధవీలత, డా. ఈశ్వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుంచి 31వ తేదీ వరకు మండలంలోని ప్రతి గ్రామంలో పశు వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సిబ్బంది శివరాం, సుగుణ, గంగులయ్య, శ్రీనాథ్‌తో పాటు పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరానికి విశేష స్పందన

**తంబళ్లపల్లె జనవరి 19 ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వంతో పాటు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తున్నట్లు మండల పశువైద్యాధికారి విక్రమ్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని కుక్కరాజుపల్లి, రెడ్డి కోట పంచాయతీలలో ఉచిత వైద్య శిబిరాలను ఏడి డాక్టర్ సుమిత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏడి డాక్టర్ సుమిత్ర మా ట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఈనెల 19వ తేదీ నుండి 31వ తేదీ వరకు ఉచిత పశువైద్య ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పశువులకు వైద్య పరీక్షలు, చికిత్సలు, సలహాలు, సూచనలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు హేమావతి, దేవేంద్ర, శిరీష, గోపాల మిత్ర లు శేఖర్, సురేష్, పాడి రైతులు పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

**లక్కిరెడ్డిపల్లి జనవరి 19 ప్రభాతవార్త**



పశువులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశువైద్యాధికారి మహేష్ పేర్కొన్నారు. ఉచిత పశు వైద్య ఆరోగ్య శిబిరాలలో భాగంగా సోమవారం అనంతపురం పంచాయతీలోని గొల్లపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆవులకు, గొర్రెలకు పరీక్షలు నిర్వహించి టీకాలు వేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు ఆరోగ్య శిబిరాలలో పశు పోషణలకు శాస్త్రీయ పశు యాజమాన్య పద్ధతులపై రైతుల అవగాహన కలిగి ఉండాలన్నారు. పశుగ్రాస అవసరాలు తీర్చుకోవడానికి పశుగ్రాస సాగులో స్వయం సమృద్ధి సాధించడానికి కూడా జాతీయ ఉపాధి పథకం నిధులను అనుసంధానాలతో ఉపయోగించుకోవచ్చన్నారు. ఇవన్నీ పశువుల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి, పసు వైద్యశాల సిబ్బంది ప్రసన్నకుమార్, మురళి, టిడిపి మండల ఉపాధ్యక్షుడు సెల్లు శ్రీనివాస్ యాదవ్, టిడిపి గ్రామ నాయకుడు ఆదిమూలం గంగయ్య, ఆదిశేషు, బోసు, సహదేవ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్జీఎన్ఆర్జీఏ చట్టంనే అమలుపరచాలి

**పులివెందుల, జనవరి19 , ప్రభాత వార్త :**

విబిజిరామ్జీ చట్టం వద్దు ఎమ్జీఎన్ఆర్జీఏ చట్టంనే అమలుపరచాలి అని పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ధృవకుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం పులివెందుల నియోజకవర్గం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని (నగరి గుట్ట) క్రిస్టియన్ కాలనీలో పులివెందుల పట్టణ అద్యక్షులు భోనాల ఖాదర్ వల్లి, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా అద్యక్షులు విజయ, ఉపాద్యక్షులు చంద్రబాబు లతోకలిసి విబిజీరామ్ జి చట్టం వద్దు ఎమ్జీఎన్ఆర్జీఏ చట్టం అమలు పరచాలని కాంగ్రెస్ పార్టీ తరుపున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉంటే కేంద్రం 90!! నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10!! మాత్ర మే నిధులు ఇస్తున్నం దువల్ల ఇప్పటివరకు ఇబ్బంది జరగ కుండా ఉపాధి కూలీలకు పని దొరకడమే కాకుండా కూలీల సొమ్ము ఎవరి బ్యాంకు ఖాతాలో వాళ్లకు వచ్చేవి అన్నారు. అది కాకుండా విబి జీ రామ్ జీ చట్టం అమలు అయితే కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చాలి అందువల్ల రాష్ట్రాలు ఈ రుణాన్ని చెల్లించలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తారన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను, సాయి కుమార్, లోకేష్, శ్యామ్, సిల్వ కుమార్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## డీజే పాట చిత్రీకరణ

**పీలేరు జనవరి 19 ప్రభాతవార్త:**



పాత చిత్రీకరణలో దృశ్యం

పీలేరు పరిసరాల్లో 'కలర్ ఫోటో తీయరో' డీజే పాట చిత్రీకరణ వేగంగా జరుగుతోంది. ఆర్.బి. బ్రదర్స్ ప్రొడక్షన్స్ చిత్ర నిర్మాణ సంస్థ బ్యానర్ లో నిర్మాత రాళ్లపాటి చిన్న మస్తాన్ ప్రేక్షకులకు అందిస్తున్నారు. గీత రచయిత నవసందీప్ రాసిన ఈ డీజే పాటను హీరో, హీరోయిన్ జగదీష్, ఐశ్వర్య (ఇస్మార్ట్ శంకర్ స్టెప్ మార్ ఫేమ్), బృందంతో దర్శకులు స్టానీ చిత్రీకరిస్తున్నారు. పీలేరు, సదుం మండలాల సరిహద్దుల్లోని కంచం వారి పల్లి, ఊటుపల్లి మధ్య గత మూడు రోజులుగా పచ్చని వరి పొలా గట్లు, కొండలు, చెరువు కట్టలు మొదలకు చోట్ల సుహేల్ నృత్య దర్శకత్వంలో డిఓపి రాఖీ ఏఆర్‌పాట చిత్రీకరణ చేపట్టారు. నాని రచించిన ఈ పాటకు సాహితి సంగీతం అందించారు. పాట చిత్రీకరణతో పాటు ఎడిటింగ్ బాధ్యతలను కూడా రాఖీ ఏఆర్ చేపట్టారు. ఈ పాట చిత్రీకరణకు పీలేరు చెందిన కళాకార్ హబ్ బృందం కూడా తమవంతు సహకారాన్ని అందిస్తోంది. ఇందులో నటీనటులు కిరణ్, నైనా, శివాని పాల్గొన్నారు.

## పిఎంజెజెవై ద్వారా రూ.2 లక్షలు లబ్ధి

**పీలేరు జనవరి 19 ప్రభాతవార్త:**



చెక్కు అందిస్తున్న బ్యాంక్ మేనేజర్

పిఎంజెజెవై ద్వారా నామినీకి రూ.2 లక్షలు లబ్ధి చేకూరేల సహకరించినట్లు ఆర్బిఐ విపిఎస్ కౌన్సిలర్ సుధాకర్ తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాలుగు నెలల క్రితం ముత్యాలమ్మ సంఘం సభ్యురాలు రమణమ్మ (36) అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న పీలేరు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మృతురాలి బ్యాంకు ఖాతాలో పిఎంజెజెవై స్కీము ఉందని తెలుసుకొని ఆమెకు బ్యాంకు ద్వారా రూ.2 లక్షలు ఆర్థిక సాయం అందేలా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ హేమచంద్రతో సంప్రదించి, ఆన్లైన్ ద్వారా ఆమె వివరాలను సేకరించి, నామిని కైలాష్ ఖాతాకు రూ.2 లక్షలు జమయ్యేలా సహకరించినట్లు కౌన్సిలర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ విడ్స్ సంస్థ అధికారి సుధాకర్, శివ, కోఆర్డినేటర్ చెంచయ్య, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ చందు, సంఘమిత్ర సిసిలు పాల్గొన్నారు.

## ముద్దాయికి 10 సంవత్సరాలు కారాగారశిక్ష

**ప్రొద్దుటూరు క్రైం, జనవరి 19, ప్రభాతవార్త:**

మైనర్ బాలికను అత్యాచారం చేసిన కేసులో ముద్దాయికి సోమవారం పోస్కో కోర్టు ఇన్‌ఛార్జి జడ్జి ఎస్.ప్రవీణ్‌కుమార్ 10 సంవత్సరాల కారాగార శిక్ష, రూ.2500 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. 2014 డిసెంబరు 11న ముద్దాయి జి.అశోక్‌కుమార్ 13 సంవత్సరాల మైనర్ బాలికను మభ్యపెట్టి ముద్దుపెట్టాడని, రోజూ వెంటపడుతూ ఉండడంతో అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకుందని బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై చలపతి నమోదు చేయడం జరిగింది. ఈ మేరకు స్పెషల్ అడిషనల్ పీపీ కె.వేణు గోపాల్ ఆధ్వర్యంలో సకాలంలో సాక్షులను కోర్టులో హాజరుపరిచి ముద్దాయిలకు శిక్ష పడేలా చేయడంతో జిల్లా ఎస్పీ సిబ్బందిని అభినందించారు.

## శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**కలికిరి, జనవరి 19, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం పశుపోషణరంగాన్ని మరింత బలోపేతం చేయడానికి 15 శాతం వృద్ధిరేటు సాధించేందుకు సీఎం స్వర్ణాంధ్ర 2047 ఆశయాలకు అనుగుణంగా పశువుల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం ఈ నెల 19 నుంచి 31 వరకు గ్రామాల్లో నిర్వహించే ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలికిరి మార్కెట్‌యార్డు ఛైర్మన్ మాలతి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పత్తేగడ పంచాయతీ, నగిరిపల్లి, తెల్లగుట్టపల్లి, పాలెం కురవపల్లె గ్రామాల్లో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను ఛైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కలికిరి పశువైద్య శాల సహాయ సంచాలకులు డా.కె.వెంకట మునినాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే ఉచిత పశు ఆరోగ్య శిబిరాలలో ఉచిత పశువైద్య సేవలు పశువులకు, జీవాలకు నట్టల నివారణ మందు తాపించడం, యదకు రాని సూలు కట్టని పశువులకు పరీక్షలు నిర్వహించి శాస్త్రీయ సూచనలు అందించడం, గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించడం యదలో ఉన్న పశువులను గుర్తించి కృత్రిమ గర్భాధారణ సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు డా. జగన్‌మోహన్‌రెడ్డి, డా.గిరినాథ్‌రెడ్డి, డా.కీర్తి, పశుసంవర్ధక సహాయకులు రాజ్ కుమార్, కృష్ణవేణి, పవన్, చంద్రబాబు, గోపాలమిత్రలు లతీఫ్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ గెలుపే ధ్యేయంగా పని చేయాలి

**కలికిరి, జనవరి 19, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని రాజంపేట ఎంపీ వెంకట మిథున్‌రెడ్డి వైసీపీ యువనేత షేక్ హనీఫ్‌కు ఆదేశించారు. రాజంపేటలోని ఎంపీ స్వగృహంలో కలికిరి మండలం వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు హనీఫ్ కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కలికిరి మండలంలోని గ్రామ స్థాయిలో వైసీపీని బలోపేతం చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు అండగా నిలవాలన్నారు. కలికిరి మండలంలో వైసీపీ చేపట్టిన అన్నికార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంపై వైసీపీ యువనేత షేక్ హనీఫ్‌ను ఎంపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు సుభహాన్, బుల్లెట్ షఫీ, బబ్లూ, జాకీర్ పాల్గొన్నారు.

## వేమన పద్యాలు నేటి సమాజానికి ఎంతో అవసరం

**వేంపల్లి: జనవరి 19 (ప్రభాత వార్త)**



వేమన కవి, యోగి, సంస్కర్త అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లి లో మహాకవి వేమన 375వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ మహాకవి వేమన అచ్చమైన తెలుగు సహజ చాటు కవి అని, ప్రజా కవి అని, విశ్వకవి అని కొనియాడారు. వేమన పద్యాలు సార్వజనీనం, సార్వ ప్రాంతీయం, సార్వకాలీయం అన్నారు. వేమన పద్యాలలో ఒక్క సంస్కృత పదము కూడా ఉండదు. వేమన జయంతి కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, వేంపల్లి మండల శాఖ అధ్యక్షుడు రామకృష్ణ, పులివెందుల పట్టణ శాఖ అధ్యక్షులు బోనాల ఖాదరవల్లి, పులివెందుల టౌన్ ఉపాధ్యక్షుడు చంద్రబాబు, మైనార్టీ సెల్ స్టేట్ జనరల్ సెక్రెటరీ రాజా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, రవి, బద్రీనాథ్, రాఘవయ్య, వేమయ్య, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో మేనేజరుకు సన్మానం

**జమ్మలమడుగు, జనవరి 19, ప్రభాతవార్త:**



జమ్మలమడుగు ఆర్టీసీ డిపో మేనేజరును గండికోట చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు సోమవారం గ్యారేజీ ఆవరణలో కాశ్మీర్ శాలువాతో సన్మానించారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో జరిగిన గండికోట వారోత్సవాలలో ఆర్టీసీ డిపో సిబ్బందికి అందించిన మెరుగైన సేవలను గుర్తించి గ్యారేజీ సిబ్బంది, డ్రైవర్లు, కండక్టర్లు తదితర సిబ్బందికి స్టీల్ భోజనం క్యారియర్లు అందించారు. ఈ సందర్భంగా టూరిస్ట్, ప్రయాణికులు, పర్యాటక ప్రియులకు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా సమిష్టి కృషితో ఉత్సవాలను విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఫ్యాక్షన్‌కు పాల్పడితే చర్యలు -ఎస్సై

**పెండ్లిమర్రి, జనవరి 19, ప్రభాతవార్త:**

మండలంలోని గ్రామంల్లో ఫ్యాక్షన్‌కు పాల్పడితే చర్యలు తప్పవని పెండ్లిమర్రి ఎస్సై తులసీ నాగప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పెండ్లిమర్రి పీఎస్ లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న విషయాలకు ఘర్షణలకు పాల్పడి తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని ఇంట్లోని కుటుంబ సభ్యులను, తమ పిల్లలను మంచిగా చదివించుకోవాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, మట్కా, గ్యాంబ్లింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. ఏమైనా సమస్యలుంటే ముందుగా తమ దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలే తప్ప ఆవేశాలకు లోనై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, రౌడీషీటర్లు పాల్గొన్నారు.



## జై శ్రీరామ్ నినాదాలతో మారుమోగిన కలికిరి

**కలికిరి, జనవరి 19, ప్రభాతవార్త:**



హిందూ సమ్మేళన కార్యక్రమంలో జైశ్రీరామ్ నినాదాలతో కలికిరి మారుమోగింది. సోమవారం ఎల్లమ్మతల్లి ఆలయంలో హిందూ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీకృష్ణ నంద సరస్వతి స్వామి హాజరై ఆశీర్వచన ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం బౌద్ధిక్ ప్రముఖ ప్రధాన వక్తగా చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఆర్ఎస్ వంద సంవత్సరాల ప్రయాణంలో ఎన్నో ఒడుదుడుకులు తట్టుకొని నేడు ప్రపంచ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తున్నదని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి దేవాలయం ఛైర్మన్ రోహిత్‌కుమార్ మాట్లాడుతూ సమాజంలో హిందూ యువకులు మత్తు పదార్థాలకు బానిస కాకూడదని దేశం మీద ప్రేమ, ధర్మం మీద నిష్ట ఉండాలన్నారు. యువత అన్ని రంగాల్లో ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 592 మంది యువకులు పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతవమైంది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరత రాష్ట్ర కన్వీనర్ చింతపర్తి మహేష్, జిల్లా గోరక్ష హరినాథ్‌ప్రతాప్‌రాజు, నితిన్, వెంకట్, శివ పాల్గొన్నారు.

## వైభవంగా మృత్యుంజయ స్వామికి రుద్రాభిషేకం

**బద్వేల్ అర్బన్ జనవరి 19 ప్రభాతవార్త :**



బద్వేల్ మున్సిపాలిటీ పరిధి అనంతగిరి క్షేత్రంలో వెలసిన మృత్యుంజయ ఆలయంలో సోమవారం స్వామివారికి రుద్రాభిషేకంతో పాటు పలు రకాలు పూజలను నిర్వహించడం జరిగిందని ఆలయ నిర్వాహకులు విజయ్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు, ఉత్తరాయణ పుణ్యకాలంలో వచ్చే మాఘమాసం హిందువులకు చాలా పవిత్రమైనదని, కార్తీక మాసంలో దీపానికి ఎంత ప్రాముఖ్యత ఉంటుందో మాఘ మాసంలో స్నానానికి అంత ప్రాముఖ్యత ఉంటుందని, ఈ మాఘ మాసంలో అంతా తెల్లవారుజామునే లేచి స్నానమాచరించడం ప్రధానమని శివదీక్ష గురు స్వాములు బలపనూరు శంభూ ప్రసాద్ తెలిపారు. మాఘ మాసం ప్రారంభం రోజు సోమవారం అనంతగిరి క్షేత్రంలో వెలసియున్న శ్రీ మృత్యుంజయ స్వామివార్లకు రుద్రాభిషేకం మరియు విశేషమైన పూజలు వారు నిర్వహించారు. ఈరోజు మాఘమాస శివదీక్షను ఐదు మంది స్వీకరించారు. మరియు వారు మాఘ మాస ప్రాధాన్యతను గురించి మాట్లాడుతూ దుఃఖ దారిద్ర నాశాయ శ్రీ విష్ణోస్తోషణాయచ ప్రాతః స్నానం కరోమ్యద్య మాఘ పాపవినాశనం అనే స్తోత్రాన్ని పటిస్తూ బ్రాహ్మి ముహూర్తమున స్నానమాచరించాలని అనంతరం సూర్య భగవానునికి అర్ఘం ఇవ్వడం వలన పుష్కర స్నాన ఫలితం లభిస్తుందని తెలిపారు. ఇక ఈ మాసంలో తిలలు, ఉసిరికలు దానం చేయడం, అశ్వత్థ వృక్షాన్ని పూజించడం వంటివి గొప్ప ఫలాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ మాసంలో విశేషమైన వసంత పంచమి, రథసప్తమి, భీష్మ ఏకాదశి మరియు శ్యామలాదేవి నవరాత్రులు ప్రముఖమైనవని తెలిపారు. ఈ కార్యక్రమంలో కటారు రామయ్య, సాంబశివారెడ్డి, శివదీక్షపరులు పాల్గొన్నారు.

## నేడు వాసవి మాత ఆత్మార్పణ దినం

**ఒంటిమిట్ట జనవరి 19 (ప్రభాతవార్త )**



మండల కేంద్రమైన ఒంటిమిట్ట మెయిన్ బజార్ లో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మంగళవారం శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి మాత ఆత్మార్పణ దినం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మండల పురోహితులు, శ్రీ కోదండ రామాలయ ఆస్థాన పురహితులు మరియు అమ్మవారి శాల అర్చకులు ఏలేశ్వరం. గురుస్వామి శర్మ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినం సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకాలు ప్రత్యేకంగా అలంకారాలు అమ్మవారికి కుంకుమార్చనలు, ఉదయం 10:00 గంటల నుండి వైదిక పురాణ మంత్ర పఠనంతో గణపతి పూజ, స్వస్తి పుణ్యావాచనము, దీక్షాహోమం ,పూర్ణాహుతి, మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగము, సాయంకాలం ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో అమ్మవారికి అష్టోత్తర, సహస్రనామ కుంకుమార్చన, దశ హారతులు, మంగళ హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగము నిర్వహిస్తున్నట్లు తెలియజేయడం జరిగింది. అమ్మవారికి నిర్వహించే అభిషేకాలు హోమాలు తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి ఆశీస్సులకు పాత్రులు కావాలని తెలియజేయడం జరిగింది.

## రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం

**వేంపల్లె:జనవరి 19:(ప్రభాత వార్త)**



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న చరిత్ర అధ్యాపకుడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డా.బాలకొండ గంగాధర్ ని ఘనంగా సన్మానించారు. ఆయన పూర్వ విద్యార్థులైన జీ.రవి, సురేష్, గోపాల్ గౌడ్, కుమార్, సంపత్, ప్రసాద్ లు కలిసి శాలువ కప్పి పూలమాలతో సత్కరించారు. అనంతరం కడప వైఎస్ఆర్ఎం డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకుడు కె.జయచంద్ర మాట్లాడుతూ డా.బాలకొండ గంగాధర్ ఎక్కడ పని చేసిన ఉత్తమ భోదనతో విధ్యార్థులకు మార్గదర్శకంగా నిలుస్తారన్నారు. అలాగే ఆయన సాధించిన బెస్ట్ టీచర్స్ అవార్డు ఇతర అధ్యాపక, ఉపాధ్యాయలకు ఆదర్శమన్నారు. ఆయన పనిచేస్తున్న కళాశాలకే మాత్రమే కాకుండా జిల్లాకే గర్వకారణమన్నారు. అంతేకాకుండా ఆయన భోదనలతో వివిధ ప్రభుత్వ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులను డా.బాలకొండ గంగాధర్, కె.జయచంద్ర లు సత్కరించి, అభినందించారు.

## రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారమే ధ్యేయం



**కడప జనవరి 19 ప్రభాతవార్త:**

కలెక్టరేట్ సభా భవన్‌లో ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికతో పాటు రెవిన్యూ క్లినిక్ లకు సంబంధించి ప్రత్యేక కౌంటర్లను జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేసి అర్జీలను స్వీకరించడం జరుగుతున్నదని ఇందులో భాగంగా స్వీకరించిన అర్జీలను పారదర్శకంగా పరిష్కరించేలా మరియు నిర్ణీత గడువు లోపు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి. జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసే రెవెన్యూ క్లినిక్‌లు, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా ప్రజల అర్జీలను స్వీకరించి, పారదర్శకంగా, జవాబు దారీ తనంతో పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నారు. పట్టా దారు పాస్‌పుస్తకం, రీసర్వే వంటి 14 రకాల సమస్యలకు ప్రత్యేక టేబుళ్లు ఏర్పాటు చేశారు. ఇందులో అందిన అర్జీలను నిర్ణీత వ్యవధి లోపు సమస్యలను పరిష్కరిస్తారు. రెవెన్యూ క్లినిక్ లో భాగంగా జిల్లా కలెక్టర్ తో పాటు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శిరీషా, సెక్షన్ పర్యవేక్షకులు మదన్ మోహన్ రెడ్డి, తదితరులు అర్జీలు స్వీకరించారు.

## పారిశుద్యానికి అధిక ప్రాధాన్యత



**చిన్నమండెం జనవరి 19 ప్రభాతవార్త:**

మంగళవారం చిన్నమండెం మండలం బోరెడ్డిగారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చెత్త సేకరణ ఆటోను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ప్రతి పంచాయతీకి ఆటో రిక్షాలను ఏర్పాటు చేసి చెత్త సేకరించడం జరుగుతుంది. నేడు బోరెడ్డిగారిపల్లెకు సంబంధించి కేటాయించిన ఆటోను ప్రారంభించడం జరిగిందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## మిట్స్ యూనివర్సిటీతో ఆరన్ సైంటిఫిక్‌ఎంఓ యు

**కురబలకోట జనవరి 19 ప్రభాతవార్త.**



మండలం అంగళ్ళుకు సమీపంలోని మీట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ తో మదనపల్లికి చెందిన ఆరన్ సైంటిఫిక్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు పరిశోధన అవకాశాలు, ఇంటర్నెట్ సాంకేతిక అవసరాలు ,నిపుణుల ద్వారా వర్క్షాప్ నిర్వహణ చేయడంతో పాటు ఇంటర్నె షిప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ మొదలైనవి ముఖ్య అంశాలుగా ఒప్పందంలో కుదుర్చుకున్నట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. విద్యార్థులకు నాలుగు వారాలు పాటు నుండి ఆరు వారాలు మరియు ఫైనల్ ఇయర్ విద్యార్థులకు నాలుగు వారాలు నుండి ఆరువారాల వరకు వరకు ఈ వ్యవధిలో ఇంట ఇంటర్న్ షిప్ ఉంటుందని శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరన్ సైంటిఫిక్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్, యూనివర్సిటీ రిజిస్ట్రర్ డాక్టర్ డి .ప్రదీప్ కుమార్ ,ప్రిన్సిపాల్ డాక్టర్ పి రామనాథన్,స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ దీపాంక్ రాయి, డీన్ స్కూల్ ఆఫ్ కంప్యూటర్ డాక్టర్ చంద్ర ప్రకాష్ గుప్తా , అసిస్టెంట్ డైరెక్టర్ అండ్ ఇండస్ట్రీ రిలేషన్స్ ఆఫీసర్ పీ.ఎం. బాలాజీ ,మెకానికల్ ఇంజనీరింగ్ అధిపతి డాక్టర్ ఎస్. భాస్కర్ పాల్గొన్నారు.

## హైవే నుంచి కనెక్టివిటీ రోడ్డు మంజూరు చేయాలి



**నందలూరు, జనవరి 19 ప్రభాతవార్త:**

కడప నుండి రేణిగుంట వరకు నూతనంగా నిర్మించబోతున్న జాతీయ రహదారి నుంచి స్థానిక మండల కేంద్రానికి, ఒంటిమిట్టకు వెళ్లుటకు ప్రస్తుతమున్న రహదారికి కనెక్టివిటీ రోడ్డు ఏర్పాటు చేయాలని నందలూరు లయన్స్, వాకర్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో ప్రతినిధులు, స్థానిక యువత కలిసి సోమవారం రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ ఎల్లటూరు. శ్రీనివాసరాజుని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పై రామ్మోహన్ మాట్లాడుతూ టీటీడీ లో విలీనమైన నందలూరు సౌమ్యనాథ స్వామి దేవస్థానం, ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున వస్తున్నారని, ఈ క్రమంలో నందలూరు ఆల్విన్ ఫ్యాక్టరీ నుండి మంటపంపల్లి మధ్యలో కనెక్టివిటీ రోడ్ ఉన్నట్లయితే భక్తులకు, ప్రజలకు అనుకూలంగా ఉంటుందన్నారు. అరవపల్లి జిల్లా పరిషత్ మైదానము ప్రహరీతో సహా ట్రాక్ కూడా దెబ్బతిన్న కారణంగా నిత్యం పాదచారులు, స్థానిక యువత ఆటలకు ఇబ్బందికరంగా ఉందని పేర్కొన్నారు. పలుమార్లు స్థానిక వాకర్స్ క్లబ్ ద్వారా సొంత నిధులు వెచ్చించి పనులు చెప్పట్టామని, సమస్యను ఉన్నతాధికారులకు నివేదించి మైదానం అభివృద్ధికి సహకరించాలని శ్రీనివాసరాజు కోరామన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ , వాకర్స్ క్లబ్ ప్రతినిధులు కుర్రా. మణి యాదవ్, ఉప్పు శెట్టి సుధీర్, మోడపోతుల రాము, గంధం గంగాధర్, తోట శివశంకర్, మంటి మారయ్య, గండికోట కృష్ణకుమార్, పాటూరు రమేష్, జయచంద్ర, త్యాగరాజు, వెంకటేష్, బద్రి రమేష్, రాఘవ, రేగిమడుగుల హేమంత్, రవి, అజయ్, నరసింహ, ఇమ్రాన్, నవీన్ పాల్గొన్నారు.

## ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎంఎస్ఎంఈ స్టేట్ ప్రెసిడెంట్‌గా మీరా కళ్యాణి

**ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 19 ప్రభాత వార్త**



ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎంఎస్ఎంఈ స్టేట్ ప్రెసిడెంట్‌గా ప్రొద్దుటూరు కి చెందిన మీరా కళ్యాణిని నియమిస్తూ సోమవారం ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెంట్రల్ చైర్మన్ సుధీర్ పాల్ ఉత్తర్వులు ఇచ్చారని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. 5 సంవత్సరాల ఈమె పదవీ కాలంలో వికసిత బారత్ తో భాగంగా ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు సబ్సిడీ ద్వారా లోన్స్ ఇచ్చి వారిని పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు సహకరించి, వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని ఆయన వివరించారన్నారు. ఈ సందర్భంగా మీరా కళ్యాణి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవిని అందజేయడం ఆనందకరమన్నారు. ఈ పదవికి వంద శాతం న్యాయం చేస్తూ ఎస్సీ,ఎస్టీ మహిళలకు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగే అవకాశం కల్పించేలా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# పశు వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**రాజంపేట జనవరి 19 ప్రభాతవార్త:**

ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 19 నుండి 31 వరకు జరిగి ఉచిత శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాజంపేట ఉప సంచాలకులు డాక్టర్ వై విజయ భాస్కర్ రావు తెలిపారు. సోమవారం సబ్ కలెక్టర్ భావనతో కలిసి ఆయన ఉచిత పశువైద్య శిబిరాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ వైద్య శిబిరాల్లో గొర్రెలు మేకలు దూడలకు నట్టల నివారణ మందులు ఇస్తామన్నారు. ఎదకురాని ,చూడు నిలవని పశువులకు అవసరమైన పరీక్షలు గేదెలకు ఆవులకు చూడు పరీక్షలు గొర్రెలు మేకలకు ఉచితంగా బొబ్బ వ్యాధి నిరోధక టీకాలు వేస్తామన్నారు.పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు పశువుల శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన గేదెలకు ఆవులకు 85!! రాయితీపై బీమా పశుసంవర్ధక శాఖ అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పశుపోషకులు వినియోగించుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాజంపేట మండలం గుండ్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోనీ రామాపురంలో రాజంపేట పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకు డాక్టర్ వై విజయ భాస్కర్ రావు, ప్రాంతీయ పశువైద్యశాల రాజంపేట డాక్టర్ కె .ప్రతాప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పశువైద్య ఈ శిబిరాలలో పశువులకు ఉచిత పశువైద్య చికిత్సలో గర్భకోశ వ్యాధులకు చికిత్సలు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్.చర్లపల్లె పశువైద్యాధికారిని భాగ్యవతి, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ వరదయ్య, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ రమేష్, వెటర్నరీ అసిస్టెంట్లు గంగరాజు ప్రియాంక, పవన్, రాజేంద్ర పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సబ్ కలెక్టర్ భావన

## పశు ఆరోగ్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

**మదనపల్లె, జనవరి 19 ప్రభాతవార్త :**

జాతీయ పశు ఆరోగ్య శిబిరాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సబ్‌కలెక్టర్ చల్లా కళ్యాణి పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో పశుసంవర్ధకశాఖ వారి ఆధ్వర్యంలో రూపొందించిన జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంపై గోడపత్రికలను సబ్‌కలెక్టర్, డిఆర్ఓ మధుసూదన్‌లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ పశువులకు సకాలంలో టీకాలు వేయించడం ద్వారా ఎన్నో వ్యాధులను అరికట్టవచ్చునన్నారు. అన్నమయ్య జిల్లాలో ఈనెల 19నుండి 31వరకు పశువులకు, దూడలకు, సన్నజీవాలకు నట్టల నివారణ మందులు ఉచితంగా తాగించబడుతాయన్నారు. గొర్రెలు, మేకలకు ఉచితంగా బొబ్బవ్యాధి, చీడపారుడు, చిటుక నీలినాలుక వంటి వ్యాధులకు ఉచితంగా టీకాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ టీకాలన, మందులను రైతులు వినియోగించుకొని పశువులకు వచ్చే వ్యాధులను నివారించుకోవచ్చునన్నారు. శాస్త్రీయ పశు యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సులు నిర్వహించబడుతాయన్నారు. పశుపథకం అమలు, పశు కిసాన్ క్రెడిట్‌కార్డులు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధశాఖ అధికారి గుణశేఖర్ పిళ్లై, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు వేగవంతం చేయండి



**తంబళ్లపల్లె జనవరి 19 ప్రభాతవార్త ః**

మండలంలో వి.బి.జీ రాంజీ పథకంలో ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలని ఉపాధి హామీ సిబ్బందిని డ్వామా ఎపీడీ నందకుమార్ రెడ్డి ఆదేశించారు. సోమవారం ఆయన ఉపాధి హామీ పనులపై రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి నుండి ఉపాధి హామీలో ఇంకుడు గుంతలు, ట్రెంచీలు, ఇండ్ల వద్ద వాటర్ హార్వెస్టింగ్, నీటి నిలువ పనులు చేపట్టాలని సూచించారు. మండలంలోని మారుమూల గ్రామాలలో మట్టి రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపామని దీంతోపాటు అక్కమ్మచెరువు సుందరీ కరణ పనులపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు చేపడతామన్నారు. నేటి ప్రభుత్వం 125 రోజులు పని దినాలు పెంపు, వారం రోజుల కే బిల్లుల చెల్లింపు, పాత బకాయిలు చెల్లింపు చేపట్టిన విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించి పనులు ఊపందుకునేలా ఉపాధి హామీ సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ సమీక్షలో ఏపీవో అంజనప్ప, ఈసీ మహేష్, టిఏలు సుజాత, పుష్పకుమారి, బాలగంగాధర్, భూదేవిలు పాల్గొన్నారు.

## ఇరుముడితో పెనుగొండకు వాసవి దీక్షపరులు



**బద్వేల్ అర్బన్ జనవరి 19 ప్రభాతవార్త :**

బద్వేల్ పట్టణంలోని గత నెల రోజుల క్రితం గురుస్వామి చందు ఆధ్వర్యంలో సుమారు 34 మంది ఆర్యవైశ్యులు పలువురు వాసవి మాల ధారణ చేపట్టి 41 రోజు పాటు అమ్మవారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి దీక్షతో అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకొని మందస్తుగా సోమవారం తెల్లవారుజామున శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో పలువురు వాసవి మాలాధారణ చేసిన దీక్షపరులకు ప్రత్యేక ఇరుముడులను కట్టించుకొని అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి పెనుగొండ లో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకునేందుకు ప్రత్యేక వాహనంలో బయలుదేరారు, ముందుగా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, సెక్రెటరీ ఉరిమి శ్రీనివాసులు పలువురు కమిటీ సభ్యులు జెండా ఊపి వాహనాన్ని వారి చేతుల మీదుగా ప్రారంభించారు, వాసవి మాలాధారన పలువురు దీక్షాపరులకు తెల్లవారుజామునే అమ్మవారి సన్నిధిలో ఇరుముడికి ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు, వాసవి దీక్షపరులు అమ్మవారిని దర్శించుకునేందుకు అమ్మవారికి ఇరుముడి సమర్పించుకునేందుకు వారి ప్రయాణం లో ఎటువంటి ఆటంకాలు కలగకుండా పెనుగొండలోని వాసవి మాత అమ్మవారికి ఇరుముడి సమర్పించుకుని అమ్మవారి ఆశీస్సులు పొంది సుఖంగా వారి ప్రయాణం జరగాలని వారు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో పిండి లక్ష్మయ్య, మహిళా మండలి మాజీ అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మి, కొలిశెట్టి వాహిని దేవి, కొలిశెట్టి సుబ్బారావు, తిరువీధి మురళీకృష్ణ, కొండపల్లి సాయి కుమార్, చిన్ని నరసింహ,గుబ్బ వెంకటేశ్వర్లు, తులసి సుబ్బరాజా, సుబ్బరత్నమ్మ,సుభాషిణి, ఎడ్లపల్లి సాయి, నాగమణి, సుభాషిణి, కొలిశెట్టి సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ ఎంప్లాయ్ చింతకుంట కృష్ణమూర్తి, రవి, సుదర్శన్,డాక్టర్ నిత్యనంద్, తో పాటు పలువురు వాసవి, వనిత క్లబ్ సభ్యులు మహిళా మండలి మరియు వాసవి దీక్ష పరులు పాల్గొన్నారు.



## మద్యం సేవించి మృతి చెందడం బాధాకరం

**కేవీ పల్లె,జనవరి 19 ప్రభాతవార్త:**



సానుభూతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామానికి వచ్చిన ఇద్దరు సాఫ్ట్వేర్ ఉద్యోగులు అతిగా మద్యం సేవించి మృతి చెందడం బాధాకరమని పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కెవి పల్లి మండలం బండ వడ్డి పల్లికి చెందిన మణి కుమార్, పుష్పరాజ్ ఉన్నత చదువులు చదివి ప్రైవేట్ కంపెనీల్లో పని చేసుకుంటూ సంక్రాంతి పండుగకు ఇంటికి వచ్చి తమ స్నేహితులతో మద్యం సేవించి మృతి చెందడంతో సమాచారం తెలుసుకొని సోమవారం వారి స్వగ్రామానికి వెళ్లి మృతిచెందిన యువకుల కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. మృతి చెందిన యువకుల కుటుంబాలకు, బంధువులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, పిల్లల పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, ప్రజా ప్రతినిధులు నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని మృతి చెందిన యువకుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## పరిష్కార వేదికగా రెవెన్యూ క్లినిక్ సదస్సు



**పులివెందుల, జనవరి19, ప్రభాత వార్త :**

రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు సంబంధించి రెవెన్యూ సమస్యలను పరిష్క రించే దిశగా రెవెన్యూ క్లినిక్ సదస్సు ను నిర్వహించ డం జరుగుతోందని నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ( బీటెక్) అన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద పులివెందుల రెవెన్యూ డివిజనల్ అధికారి చిన్నయ్య, మండల రెవెన్యూ అధికారి నజీర్ అహ్మద్‌ల ఆధ్వర్యంలో రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న భూములు, పట్టాలు, రికార్డులు, ఇతర రెవెన్యూ సంబంధిత సమస్య లకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రెవెన్యూ క్లినిక్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి సోమ వారం ఒక మండ లంలో రెవెన్యూ క్లినిక్ సద స్సులు నిర్వహించి, అక్కడి కక్కడే సమస్యలను గుర్తించి పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు. ఈ రెవెన్యూ క్లినిక్ సదస్సుతో పులివెందుల మండల ప్రజలకు భూసంబంధిత సమస్యల పరిష్కారంలో గణనీయమైన ఉపశమనం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రెవె న్యూ, సచివాలయ అధికారులు, సిబ్బంది టీడీపీ నాయకులు మాజీ పట్టణ అ ధ్యక్షులు మద్దూరి వెంకట్రా మిరెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, వాణిజ్య విభాగపు కార్యదర్శి నల్లగారి భాస్కర్ రెడ్డి, ఎంపిటిసి విశ్వనా థ రెడ్డి, నల్లపురెడ్డిపల్లి సింగిల్ విండో చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, పుష్ప నాథ్ రెడ్డి, రైతులు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ విజేతగా చేగువేరా ఫ్రెండ్స్ టీమ్

**బ్రహ్మంగారిమఠం జనవరి 19 ప్రభాతవార్త:**



బ్రహ్మంగారిమఠం మండల స్థాయి లో సంక్రాంతి పండుగ సందర్భంగా తెలుగుగంగ ప్రాజెక్ట్ కింద వున్న క్రీడ మైదానం నందు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ఫైనల్‌లో జరిగిన చేగువేరా ఫ్రెండ్స్ లెవెన్ టీమ్, వి అర్ 11టీమ్ లెవన్ టీమ్ లు హోరాహోరీ గా తలపడగా మొదటగా బ్యాటింగ్ చేసిన వి అర్ 11టీమ్ 16 ఓవర్ లకు గాను 99 పరుగులు చేయగా చేగువేరా ఫ్రెండ్స్ టీమ్ 14 ఓవర్లకు103పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించి విజయ బాహుటఎగుర వేయడం జరిగింది. గెలుపొందిన టీం కి 50116 నగదు తో పాటు ట్రోఫీని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జునరెడ్డి స్పాన్సర్ గా,మరియు రన్నరప్ టీం కి 25116నగదుతో పాటు ట్రోఫీని సింగిల్ విండో ప్రెసిడెంట్ యల్లటూరు సాంబశివారెడ్డి మరియు పూజ శివయ్య లు స్పాన్సర్ గా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ 5016 నగదు స్పాన్సర్ ఆవుల దస్తగిరిగా వున్నారు, గెలుపొందిన విజేతలకు బహుమతులను మండల టీడీపీ నాయకులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీ చెన్నుపల్లి సుబ్బారెడ్డి, మరియు శ్రీయపు శ్రీనివాసుల రెడ్డి, ముడుమాల పోలిరెడ్డి , పాల్గొనడం జరిగినది. ఈ క్రికెట్ పోటీలకు ఆర్గనైజర్ లుగా చాపాటి సురేష్ కుమార్ రెడ్డి, సోమాఅమర్నాథ్ రెడ్డి, ఇడమడక సాయి, గంగిరెడ్డిపల్లె సురేంద్ర వ్యవహరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్ దగ్గర డ్రైనేజ్ పనులు

**మైదుకూరు, జనవరి 19, ప్రభాతవార్త:**



మైదుకూరు మున్సిపాలిటీ కడప రోడ్డు జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణ పరిసరాల డ్రైనేజ్ అస్తవ్యస్తంగా ఉన్న కాలువను కడప అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఆంధ్రప్రదేశ్) పట్టణ అభివృద్ధిలో భాగంగా 40 లక్షల రూపాయల నిధులతో ఎన్టీఆర్ సర్కిల్ నుండి జిల్లా పరిషత్ హై స్కూల్ కాంపౌండ్ వాల్ వరకు కాంక్రీట్ పనులు చేపట్టనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నియోజకవర్గం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ చొరవతో అభివృద్ధి పనులకు చొరవ చూపుతున్నట్లు నాయకులు తెలిపారు. బాలికల స్కూల్, ఉర్దూ స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ వెళ్లే విద్యార్థులు అపరిపరిశుభ్రత, స్కూల్ లోపలికి వెళ్లాలంటే ముక్కులు మూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి, ఆదివారం వచ్చిందంటే మాంసపు దుకాణాలు, వ్యర్థ పదార్థాలతో దుర్వాసన వెలువడేది. కలెక్టర్, ఎమ్మెల్యే చొరవతో విద్యార్థులకు మంచి వాతావరణాన్ని కల్పించడం విద్యార్థుల్లో ఆనందం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ ఏ. ఈ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ డ్రైనేజీ కాలువను కాంక్రీట్ పనులతో మొదలు పెడుతున్నామని అనంతరం ఈ పరిసర ప్రాంతాలలో ఎలాంటి ఆక్రమణలు చేపట్టకుండా చర్యలు చేపడుతామని స్కూల్ ఆవరణం గేట్ కాంపౌండ్ వాల్ కు పెయింటింగ్ తో విద్యార్థులకు మంచి వాతావరణం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు

## పిఎన్ కాలనీ గ్రామంలో పశు వైద్య శిబిరాలు

**సంబేపల్లి జనవరి 19 ప్రభాతవార్త:**



మండల పరిధిలోనే మోటకట్ల గ్రామం పశు వైద్యశాల పరిధిలోనే పిఎన్ కాలనీ గొల్లపల్లిలో సోమవారం డాక్టర్ పశువైద్యాధికారి శ్రీధర్ రెడ్డి, సహాయ సంచాలకులు పశువర్ధక శాఖ సంబేపల్లి డాక్టర్ పి లక్ష్మీనారాయణ డాక్టర్ వీర్ రెడ్డి డాన్ డాక్టర్ ప్రసాద్ నాయక్ లతో గ్రామాలలో పశు వైద్య శిబిరాలను నిర్వహించారు పశు వైద్య శిబిరాలను రాయచోటి పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ డి మాలకొండయ్య పశు వైద్య శిబిరాలలో అకాస్మిక తనిఖీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గొల్లపల్లి శిబిరంలో 150 కి పైగా పశువులకు 30కి పైగా దూడలకు సామూహిక బాహ్య పరన్న జీవుల నందు 30 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయడం జరిగిందని పిఎన్ కాలనీ లో నిర్వహించిన పశువైద్య శిబిరానికి సుమారు 1200 కు పైగా గొర్రెలకు మరియు మేకలకు నట్ట నివారణ మందులు తాపించడం జరిగినది అన్నారు అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ రైతులు పశువులకు ఇన్సూరెన్స్ చేసుకోవాలని తెలిపారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఈశ్వర్ రెడ్డి మహాదేవ తేజ రాంప్రసన్న ప్రసాద్ మహేష్ మహర్షి నాగజ్యోతి ఆదిలక్ష్మి రైతులు పాల్గొన్నారు.

## ప్రీమియర్ లీగ్ మ్యాచ్లో గెలుపొందిన రాయల్స్ టీం

**వేంపల్లి: జనవరి 19 (ప్రభాతవార్త)**



సంక్రాంతి సంబరాల్లో భాగంగా స్థానిక వేంపల్లి పట్టణంలోని జడ్పీ బాలుర హైస్కూల్ నందు జరిగిన ప్రీమియర్ లీగ్ మ్యాచ్ సీజన్ 5 ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఈ టోర్నమెంట్లో వేంపల్లి గాజులపేటకు చెందిన రాయల్స్ టీం 19 పరుగుల తేడాతో వేంపల్లి టౌన్ టీంతో పోరాడి గెలుపొందింది. గాజులపేట రాయల్స్ టీం గెలుపొందిన సందర్భంగా గాజులపేటకు చెందిన గ్రామ పెద్దలు పసుపులేటి బాబు, కోలేపల్లి జయరాములు, నారాయణ, వెంకటరమణ తదితరులు టీం లీడర్ పసుపులేటి గణేష్ , సాయికుమార్, శివ, అరుణ్, రామయ్య వినోద్‌లను అభినందించారు. గాజులపేట రాయల్స్ టీం గెలుపొందిన సందర్భంగా గాజులపేటకు చెందిన స్థానిక ప్రజలు, కుటుంబ సభ్యులు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకోవడం జరిగింది.

## తూముల రిపేర్లపై పరిశీలన

**బద్వేలు ,జనవరి 19,ప్రభాతవార్త**



నియోజకవర్గం పరిధిలోని బద్వేల్ పెద్ద చెరువు చిన్న తూము మరియు చెన్నంపల్లి చెరువు తూముల రిపేర్లకు సంబంధించి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోసన్న, ఎల్ఎస్‌పీ డ్యామ్ చైర్మన్ వెంకటరమణారెడ్డిలు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు చెరువుల ప్రస్తుత పరిస్థితి, తూముల మరమ్మతుల అవసరం, ఆయకట్టు రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యలపై స్థానిక రైతులు, ప్రజలతో చర్చించారు. చెరువుల తూములు శిథిలావస్థకు చేరడంతో సాగునీటి సరఫరాలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తూముల రిపేర్లు పూర్తయితే ఆయకట్టు ప్రాంత రైతులకు ఎంతో మేలు జరుగుతుందని వారు తెలిపారు. చెరువుల మరమ్మతులు పూర్తయితే ఆయకట్టు రైతుల సాగునీటి సమస్యలు పరిష్కారమవుతాయని, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన చర్యలు చేపట్టేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ భూమిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

## అతికారి వెంకటయ్యకు ఘన నివాళి



సోమవారం ఆయన పార్థివ దేహాన్ని సిద్దవటంలోని ఆయన స్వగృహంలో ఉంచారు. ఆయన కుమారుడు అతికారి దినేష్ తమ్ముడు అతికారి కృష్ణ ను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు ఆయన పార్థివ దేహాన్ని రాజంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అకేపాటి అమర్నాథ్ రెడ్డి, కోడూరు ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్రాయుడు, అన్నమయ్య జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు సుగువాసి ప్రసాద్ బాబు, జనసేన కడప జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాస్, రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు, తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహణకార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి మేడా విజయ్ శేఖర్ రెడ్డి, ఆర్టీసీ మాజీ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, రాష్ట్ర దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వీరభద్రుడు, రాజంపేట నియోజకవర్గ జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాసులు, సీనియర్ టీడీపీ నాయకులు కదిరి ప్రసాద్, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధులు కీర్తన, తాతంసెట్టి నాగేంద్ర, సింగిల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ నాయుడు బండారు రాజగోపాలయ్య మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష సిద్ధవటం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ యాదవ్ బండారు సత్యనారాయణ బండి బాబు సింగిల్ విండో మాజీఅధ్యక్షులు జ్యోతి జగదీశ్వర్ రెడ్డి పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షుడు పుత్త రామచంద్రయ్య ఏపీ పంచాయతీ రాజ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య జెడ్పిటిసి చలమయ్య యాదవ్ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నాగముని రెడ్డి గాలివీడు మాజీ సర్పంచ్ శ్రీనివాసరాజు నిత్యపూజస్వామి చైర్మన్ రాజేంద్రప్రసాద్ ఎన్నారై చంద్ర స్థానిక జనసేన, టీడీపీ, వైసీపీ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



## పీజీఆర్ఎస్ సమస్యలు పరిష్కరించాలి

**పీలేరు, జనవరి 19 ప్రభాతవార్త:**

పీజీఆర్ఎస్ సమస్యలు పరిష్కరించాలని తహశీల్దార్ శివకుమార్ అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పీజీఆర్ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూసమస్యలకు సంబంధించి 9 అర్జీలు వచ్చాయని తెలిపారు. అధికారులు కూడా గ్రామాల్లో పర్యటించి ఎప్పటిక ప్పుడే సమస్యలు పరిష్కరించాలని సూచించారు. రైతులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ ప్రసాద్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసిల్దార్ శివకుమార్